

అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడో విడతగా 46.85 లక్షల మంది రైతులకు రూ.6 వేల చొప్పున మొత్తం రూ.8,935 కోట్లు వారి ఖాతాల్లో జమయ్యాయి. రైతులకు భారీ సాయం అందుతున్నప్పటికీ వైసీపీ అసత్య ప్రచారం చేస్తోంది.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**


శనివారం 14.03.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 326 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


## 46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి

# రూ.2670 కోట్లు జమ



- అన్నదాతకు భరోసాగా కూటమి ప్రభుత్వం
- ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందించి అండగా నిలిచాం
- వ్యవసాయానికి అండగా త్వరలో ఏఐ అగ్రానమిస్ట్ సేవలు
- గత పాలకులు తప్పులు చేసి గ్యాగ్ ఆర్డర్లు తెచ్చుకోవటం సిగ్గుచేటు
- పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ మూడోవిడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఏడాదిలో ప్రతి రైతుకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గౌహతీ నుంచి ప్రధాని మోదీ ప్రసంగాన్ని రైతులతో కలిసి వర్చువల్ గా వీక్షించారు. ప్రధానమంత్రితో కలిసి సీఎం రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతులకు రూ. 2,670 కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రైతులకు అండగా నిలుస్తున్నాం. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలకు తోడు, రాష్ట్రప్రభుత్వం రూ. 14 వేలు కలిపి మొత్తం రూ. 20 వేలు ఈ ఏడాది రైతులకు అందించాం.

మిగతా 2లో...



## దేశవ్యాప్తంగా 9.3 కోట్ల రైతులకు

# 'పీఎం కిసాన్' నిధులు



- ప్రధాని నరేంద్ర మోదీ

**నేషనల్ డెస్క్ (జర్నలిస్ట్ ఫైల్) :** రైతులను ఆదుకోవడం, దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపించడం కోసం ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ మాత్రం మరోసారి దేశం పట్ల తమ నిబద్ధత లోపాన్ని బయటపెట్టిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. యుద్ధాల వంటి సంక్షోభ సమయాల్లో కూడా కాంగ్రెస్ తప్పుడు సమాచారాన్ని, అసత్యాలను ప్రచారం చేయడానికే పరిమితమైందని విమర్శించారు.

అసోంలోని గువాహటిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా అర్హులైన 9.3 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ పథకం కింద 22వ విడత నిధులను విడుదల చేశారు.

టీ తోట కార్మికులకు భూమి హక్కులు కల్పించడం ద్వారా అసోంలో జరిగిన చారిత్రక అన్యాయాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ముగిస్తోందని మోదీ పేర్కొన్నారు. టీ తోట కార్మికులకు భూమి పట్టాలు ఇవ్వడం ద్వారా తమకు ఉన్న ఋణాన్ని తీర్చుకుంటున్నానని తెలిపారు. వారి కష్టంతో ఉత్పత్తి అయ్యే టీని అమ్మడం ద్వారానే తాను ఈ స్థాయికి చేరుకున్నానని,

మిగతా 2లో...



## వేగంగా బిట్స్ పిలానీ పనులు

- అమరావతిలో బిట్స్ పిలాని నిర్మాణ ప్లాన్‌లను పరిశీలించిన లోకేష్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అమరావతిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పిలాని ఏఐ ప్లస్ క్యాంపస్ నిర్మాణానికి సంబంధించిన ప్లాన్లను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్. చెన్నవీర్, బీఎస్ సహాని శుక్రవారం ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ ను కలిసి బిట్స్ ఏఐ క్యాంపస్ ప్లాన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బిట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ... ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర కోర్సులు అమరావతి క్యాంపస్ లో ఉంటాయని తెలిపారు. "రెండు దశల్లో 7వేలమంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా

మిగతా 2లో...



### మంత్రి లోకేష్ చొరవతో... హెడ్ కానిస్టేబుళ్లకు ప్రత్యేక పదోన్నతులు

- ప్రజాదర్బార్ లో మంత్రి లోకేష్ ను కలిసి విన్నవించిన సిబ్బంది
- అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్లుగా 300 మందికి పదోన్నతులు కల్పించిన కూటమి ప్రభుత్వం
- అండగా నిలిచిన మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన హెడ్ కానిస్టేబుళ్లు

2 లో

### బడి భోజనం బాగో లేకపోతే కఠిన చర్యలు

- ప్రతిరోజూ ఒక టీచర్ భోజనం నాణ్యత పరీక్షించాలి
- సమూల మార్పు కోసం త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థ
- ఎమ్మెల్యేలు వారానికి ఒక స్కూలు సందర్శించి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యత తెలుసుకోవాలి
- భోజనంపై అభిప్రాయాలను పిల్లల తల్లిదండ్రులు లీప్ యాప్ ద్వారా తెలియజేయవచ్చు
- అపర అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరుతో నడుస్తున్న పథకంపై కుట్రలు చేసినా, నాణ్యత తగ్గినా కఠినచర్యలు

3 లో

## కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం



- కూటమిప్రభుత్వం ద్వారా రైతులకు మెరుగైన ప్రయోజనం హర్షణీయం
- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)** రైతాంగ ప్రయోజనాలు కాపాడటంలో,కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త సహకారంగా మండలంలో 13,381మంది రైతులు లబ్ధి పొందారని, రైతుల ప్రయోజనాల పట్ల ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధికి ఇదో నిదర్శనమని, అన్నదాత సుఖీభవ, పిఎమ్ కిసాన్ పథకాల ప్రయోజనం రైతులకు చేరువైన సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ హర్షం వెలిబుచ్చారు. స్థానిక వయవసాయ మార్కెట్ యార్డ్ లోని, వ్యవసాయశాఖ కార్యాలయంలో శుక్రవారం పిఎమ్ కిసాన్ పథకం, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా మండలంలోని రైతులకు చేకూరిన ప్రయోజనంపై, వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని, రైతులకు లభించిన ఆర్థిక సహాయం చెక్కును ఆవిష్కరించారు. మండలంలోని 13881మంది రైతులకు, 7.46కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ కాబడ్డాయి.

మిగతా 2లో...



## రైతు సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**అనకాపల్లి(జర్నలిస్ట్ ఫైల్) :** రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం 2026-27 మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి, యుద్ధాలు వంటి సంక్షోభాలు ఎదురైనప్పటికీ దేశ వ్యవసాయ రంగంపై వాటి ప్రతికూల ప్రభావం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుందని మాధవ్ పేర్కొన్నారు.

## ఏడాదికి రైతులకు మొత్తం రూ.20,000 ఆర్థిక సాయం

- అన్నదాత సుఖీభవతో రైతులకు భరోసా
- రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మూడో విడతగా రైతు ఖాతాల్లో రూ.6000 జమ
- రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతులకు లబ్ధి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట
- సాగుకు అవసరమైన ఎరువులు, పరికరాలు సబ్సిడీపై అందిస్తున్నాం
- పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులతో సాగునీటి విస్తరణ..
- రైతు పక్షపాతి ప్రభుత్వం కూటమిదే



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపారు. రైతు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందన్నారు.

అన్నదాత సుఖీభవతో రైతులకు భారీ ఆర్థిక సహాయం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు "అన్నదాత సుఖీభవ" పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం

## వంట గ్యాస్ కృత్రిమ కొరతపై బీజేపీ సీరియస్



- గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించే ఏజెన్సీలపై చర్యలకు ప్రభుత్వానికి సిఫార్సు
- కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరితో ఫోన్‌లో చర్చించిన పీవీఎన్ మాధవ్
- గ్యాస్ సరఫరాకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించిన కేంద్ర మంత్రి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో వంటగ్యాస్ కొరతపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ భరోసా ఇచ్చారు. గ్యాస్ సరఫరా అంతరాయం లేకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

ప్రస్తుత పరిస్థితులపై మాధవ్ కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరితో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి వివరించినట్లు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారని తెలిపారు.

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావంతో అంతర్జాతీయంగా ఇంధన సరఫరాలపై కొంత ప్రభావం పడుతున్నప్పటికీ,

## ఆహార భద్రత శాఖ పనితీరుపై మంత్రి సత్యకుమార్ అసంతృప్తి

- ఆహార భద్రత సూచీలో ఏపీ దేశంలో తొలి పది స్థానాల్లో ఉండాలి
- తనిఖీ అధికారులు జడత్వాన్ని వీడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- ముఖ ఆధారిత హాజరును తప్పనిసరి చేయాలి
- బాగా పనిచేసే వారిని ప్రోత్సహించాలి-చేయనివారిపై తగు చర్యలు తప్పనిసరి
- అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు
- ఆహార భద్రత శాఖ పనితీరు పై లోతైన సమీక్ష

2 లో

## రాష్ట్రంలో గేమింగ్ రంగ అభివృద్ధికి నూతన పాలసీ ప్రతిపాదన

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో గేమింగ్, ఈ-స్పోర్ట్స్ రంగాల అభివృద్ధికి నూతన పాలసీ తీసుకురావాలని కాంఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ప్రతినిధులు సూచించారు. ఈ మేరకు సీఐఐ డైరెక్టర్ మనియారా నేతృత్వంలోని ప్రతినిధి బృందం అమరావతి సచివాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది.

సమావేశంలో భారత గేమింగ్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రతినిధులు వివరించారు. యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే సామర్థ్యం ఈ రంగానికి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గేమింగ్, ఈ-స్పోర్ట్స్ రంగాల అభివృద్ధికి ప్రత్యేక పాలసీ తీసుకురావడంతో పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

అలాగే పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య అనుసంధానం ఏర్పాటుచేయడం ద్వారా యువతకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించవచ్చని తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రం గేమింగ్ రంగంలో ముందంజలో



నిలవగలదని సీఐఐ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు పెంచే రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గేమింగ్, ఈ-స్పోర్ట్స్ వంటి ఆధునిక రంగాల్లో రాష్ట్ర యువత ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమాలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు.

# మంత్రి లోకేష్ చొరవతో... హెడ్ కానిస్టేబుళ్లకు ప్రత్యేక పదోన్నతులు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకువస్తే అండగా ఉంటానంటూ భరోసా ఇస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న తమ పదోన్నతుల సమస్య పరిష్కరించాలంటూ ప్రజాదర్బార్ లో తనను కలిసి ఏపీఎస్పీ హెడ్ కానిస్టేబుళ్లు చేసిన విజ్ఞప్తి పట్ల మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. వారికి అండగా నిలిచారు. మంత్రి లోకేష్ చొరవతో ఏపీఎస్పీ(ఉూఉూ)లో హెడ్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్లుగా(ూ=ూ×) 300 మందికి పదోన్నతులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ శాఖలోని సివిల్, ఏఆర్, ఏపీఎస్పీ సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తూ 2014-19 మధ్య ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే కొన్ని సాంకేతిక కారణాలు, ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో ఏపీఎస్పీ సిబ్బందికి మాత్రం పదోన్నతులు నిలిచిపోయాయి. ఆ తర్వాత వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ స్పందన లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాదర్బార్ లో మంత్రి నారా లోకేష్ ను కలిసిన సిబ్బంది.. తమ సమస్య పరిష్కరించాలంటూ విన్నవించారు. అండగా ఉంటామంటూ మంత్రి హామీ ఇచ్చారు. దీంతో ఇచ్చిన మాట నిలుపుకుంటూ పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించి అమలులో చొరవ చూపారు. పదోన్నతులు కల్పించి 300 మంది కుటుంబాల్లో ఆనందం నింపడం పట్ల ఏపీఎస్పీ పోలీసు సిబ్బంది మంత్రి లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం



(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ద్వారా పిఎమ్ కిసాన్ పథకం, రాష్ట్రంలోని కుటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు లభించిన లబ్ధిని వివరించారు. కేంద్రం రెండువేలు, రాష్ట్రం నాలుగు వేలు, మొత్తం ఒక్కో రైతు ఖాతాలో 6వేలు జమ చేయడం ద్వారా, రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వాలు చిత్త శుద్ధితో పని చేస్తున్నాయని, కూటమి పాలకులకు రైతుల పక్షాణ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలొ వ్యవసాయ శాఖ అధికారులతొ పాటు, కూటమి పార్టీల స్థానిక నాయకులు, పట్టణపార్టీ అద్యక్షులు మహ్మద్ కుధ్దూస్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు సురేంద్ర తదితర రైతులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 9.3 కోట్ల రైతులకు 'పీఎం కిసాన్' నిధులు




(మొదటి పేజీ తరువాయి)

వారి ఆశీస్సులు తనకు ఎప్పటికీ ఉంటాయని అన్నారు.

గత పదేళ్లలో అసోంలో జరిగిన అభివృద్ధి ఈశాన్య రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని మోదీ పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని చూసి పశ్చిమ బెంగాల్ ప్రజలు కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు.

అసోంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న కాలంలో టీ తోట కార్మికులను పట్టించుకోలేదని మోదీ ఆరోపించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పాలనలో భారత్ విదేశాలపై ఆధారపడేలా మారిందని, కానీ ఎన్డీఏ ప్రభుత్వం ఆ పరిస్థితిని క్రమంగా మార్చిందని చెప్పారు.

రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని తెలిపారు. కొవిడ్ మహమ్మారి, అంతర్జాతీయ యుద్ధాల వంటి ప్రపంచ సంక్షోభాలు దేశ వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. రైతులకు ఉపశమనం కలిగించేందుకు ఎరువుల సబ్సిడీల రూపంలో రూ. 12 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు.

2014కు ముందు కాంగ్రెస్ పదేళ్ల పాలనలో కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) రూపంలో రైతులకు రూ. 6.5 లక్షల కోట్లు చెల్లించగా, తమ దశాబ్ద కాలం పాలనలో అన్నదాతలకు రూ. 20 లక్షల కోట్లు అందించామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు.

# వంట గ్యాస్ కృత్రిమ కొరతపై బీజేపీ సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

అదే పరిస్థితిని సాకుగా చూపిస్తూ కొన్ని గ్యాస్ ఏజెన్సీలు కృత్రిమ కొరత సృష్టించడం సరికాదని మాధవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరాను కావాలనే ఆలస్యం చేయడం, స్టాక్ ఉన్నప్పటికీ లేదని చెప్పడం, అదనపు చార్జీలు వసూలు చేస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు.

ఇలాంటి చర్యల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. వ్యాపార ప్రయోజనాల కోసం ప్రస్తుత పరిస్థితిని దుర్వినియోగం చేస్తూ కృత్రిమ కొరత సృష్టించడం అనైతికమని వ్యాఖ్యానించారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత సరఫరా శాఖ అధికారులు వెంటనే స్పందించి గ్యాస్ ఏజెన్సీల పనితీరుపై సమగ్ర పరిశీలన చేపట్టాలని మాధవ్ కోరారు. అవసరమైతే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని, వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్యాస్ సరఫరా వ్యవస్థపై అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని కూడా కోరారు.

ఇలాంటి పరిస్థితుల్లో హోటల్ యాజమాన్యాలు కూడా ధరలు పెంచకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మాధవ్ హితవు పలికారు.

# 46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ.2,670 కోట్ల జమ

(మొదటి పేజీ తరువాయి)





గత ప్రభుత్వం కేవలం రూ. 7,500 ఇచ్చి చేతులు దులుపుకుంటే, మేము ఆ మొత్తాన్ని రెట్టింపు కంటే ఎక్కువ చేసి ఇస్తున్నాం. ఈ ఒక్క విడతలోనే రాష్ట్ర వాటాగా రూ. 1,874 కోట్లు విడుదల చేశాం." మొత్తం మూడు విడతల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 8,985 కోట్లు జమ చేశాం. వచ్చే వారం రోజుల్లో ప్రతీ రైతు ఇంటికీ ప్రజాప్రతిధులు వచ్చి మీ యోగక్షేమాల్ని అడిగి తెలుసుకుంటారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావం వల్ల అరటి, గుడ్ల లాంటి వ్యవసాయ, పౌల్ట్రీ ఉత్పత్తులకు ఇబ్బంది ఏర్పడుతోందని.. ప్రత్యామ్నాయ మార్కెట్ల లను పరిశీలిస్తున్నామని అని ముఖ్యమంత్రి అన్నారు.

**అగ్రిటెక్ - భవిష్యత్ వ్యవసాయం :** "నేను రైతు బిడ్డను, వ్యవసాయంపై నాకు పూర్తి అవగాహన ఉంది. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని సుస్థిరం చేశాం. ఇప్పుడు రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి కంకణం కట్టుకున్నాం. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేశారు. ఇప్పుడు మళ్ళీ రూ. 1000 కోట్లతో దానిని నిర్మిస్తున్నాం. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. వ్యవసాయంలో ఆధునీకరణ తీసుకురావడమే మా లక్ష్యం. డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లడం, డ్రిప్ ఇరిగేషన్ వంటి సాంకేతికతను ప్రోత్సహిస్తున్నాం. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేయబోతున్నాం. ఇది రైతులకు ఆధునిక సాగు పద్ధతుల్లో మెరుగైన సలహాలిస్తుంది. అలాగే ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేస్తాం. మేము అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ను తిరిగి తెచ్చాం. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ను రూ. 1.50కే ఇస్తున్నాం. సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లను తప్పకుండా అమలు చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ధార్మిక సంస్థల పవిత్రతపై రాజీ లేదు :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి గత పాలకులు ఘోర తప్పిదం చేశారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. తప్పులు చేసి, పాపాలు చేసి, వాటి గురించి ఎవరూ మాట్లాడకూడదని కోర్టులకు వెళ్లి గ్యాగ్ ఆర్డర్లు తేవడం అలవాటుగా మార్చుకున్నారని ఆక్షేపించారు. వివేకా హత్య విషయంలోనూ ఇలాగే చేశారని .. తప్పు చేసిన వారు ప్రజల ముందు దోషులుగా నిలబడక తప్పదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ బాలశౌరి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.

# ఆహార భద్రత శాఖ పనితీరుపై మంత్రి సత్యకుమార్ అసంతృప్తి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర ఆహార భద్రత శాఖ తన పనితీరును క్రమంగా మెరుగుపరుచుకొని ఈ ఏడాది డిసెంబరు నాటికి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే తొలి పది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉండాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం చివరి(2024, మార్చి)గా ప్రకటించిన ర్యాంకింగ్లో ఆంధ్రప్రదేశ్ 28వ స్థానంలో ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తప్పకుండా మార్పురావాలని స్పష్టంచేశారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఫుడ్సేఫ్టీ శాఖ పనితీరు అధ్వాన్నంగా తయారైందని, ఈ పరిస్థితుల్లో మార్పురాకుండా ఉంటే ఇకపై ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. నెలకోకసారి ఉన్నతాధికారులు, మూడు నెలలకోకసారి తాను ఫుడ్ సేఫ్టీ శాఖ పనితీరు సమీక్షిస్తానని వెల్లడించారు. ముఖ ఆధారిత హాజరు(ఎఫ్ ఆర్.ఎస్) ఆధారంగా క్షేతనాలు చెల్లింపులు జరిగే విదానాన్ని తప్పని సరిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజారోగ్య సంరక్షణలో కీలకంగా వ్యవహరించాల్సిన ఆహార భద్రత శాఖ పనితీరు బాగుంటేనే క్యాన్సర్ వంటి కేసులు తగ్గుతాయని పేర్కొన్నారు. కీలకమైన శాఖలో పనిచేసే అధికారులు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, అలా లేని వారిని మార్చేయాలని ఉన్నతాధికారులకు మంత్రి స్పష్టంచేశారు. ఎవరికీవారు తమ పనితీరుపై నిత్యం ఆత్మపరిశీలన చేసుకోవాలని ఉద్యోగులు, అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకుని ఫుడ్ ల్యాబులు, ఇతర అభివృద్ధి చర్యల కోసం సుమారు రూ. 130 కోట్ల వరకు నిధులు పొందిందని వెల్లడించారు.

**విధుల పట్ల అలక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా? :** మంగళగిరిలోని కుంచనపల్లిలో ఉన్న డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఫుడ్ సేఫ్టీ శాఖ సమీక్షా సమావేశంలో జిల్లాల వారీగా పనితీరును నిశితంగా పరిశీలించారు. విధుల నిర్వహణ తీరు, నమూనాల సేకరణ, ఇతర అంశాల గురించి అధికారులను గుచ్చిగుచ్చి ప్రశ్నించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నమూనాల సేకరణలో తగ్గుదల విచారకరమన్నారు. జిల్లాలోని అధికారులు, ఇతర ఉద్యోగులు విధుల నిర్వహణలో తగిన శ్రద్ధ వహించడంలేదన్న విషయం స్పష్టమవుతోందని వెల్లడించారు మచిలీపట్నం, పల్నాడు, అన్నమయ్య, విశాఖ, కడపలోని ఎఫ్.ఎస్.ఒ.లు, చిత్తూరు, కర్నూలులోని ఎ.ఎఫ్.సి.లు దూర ప్రాంతాల్లో నివాసాలు ఉంటుండడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఎఫ్ ఎస్ ఓల హాజరు పై పర్యవేక్షణ ఉన్న దాఖలాలు కనిపించడంలేదన్నారు. ఇటీవల వర్చువల్ సమావేశం జరిగితే పలువురు అధికారులు పనిచేసే చోటకాకుండా వేరేచోట ఉంటూ హాజరైన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని వెల్లడించారు. ముఖ ఆధారిత హాజరు నమోదు విధానాన్ని వెంటనే అమల్లోనికి తీసుకురావాలని అధికారులకు స్పష్టంచేశారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన పురస్కరించుకుని పరిశీలిస్తే పాల నమూనాల సేకరణ ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

**8% వరకు మాత్రమే కల్తీ నిర్ధారణ జరగడమేమిటి? :** ఫుడ్సేఫ్టీ ఆఫీసర్లు ప్రతినెలా 12 నమూనాలు సేకరించడంలో ఎందుకు వెనుకబడుతున్నారని ప్రశ్నించారు. గడిచిన 11 నెలల్లో ప్రతి ఫుడ్సేఫ్టీ ఆఫీసర్ 132 నమూనాలు తీ-యాల్సి ఉండగా కేవలం ఆరుగురు (40 మందిలో) మాత్రమే లక్ష్యాన్ని చేరుకున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో సేకరించిన నమూనాల్లో సగటున 20% వరకు నాణ్యత లేదని నిర్ధారణ అవుతుండగా రాష్ట్రంలో ఇది కేవలం 8% వరకు మాత్రమే ఉండడంలో అంతర్యమేమిటని కూడా నిలదీశారు. కేంద్రం నుంచి వచ్చిన 4 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ (వాహనాలు) ఎందుకు ఉపయోగించడం లేదని అధికారులను మంత్రి ప్రశ్నించారు. 150 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఫుడ్ ల్యాబుల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు.

**ఆన్ లైన్ లో రిపోర్టింగ్ జరగాలి :** రాష్ట్రవైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ కాగిత రహిత రిపోర్టింగ్ విధానాన్ని అందరూ అలవర్చుకోవాలని సూచించారు. ఏ స్థాయి లోనూ కేసులు పెండింగులో ఉండకుండా.. నిర్దేశిత గడువులోగా వాటిని పరిష్కరించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆహారభద్రత శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ నీలకంఠారెడ్డి మాట్లాడుతూ ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్దేశించిన ప్రోటోకాల్ మేరకు తనిఖీలు జరపాలని, కేసులు నమోదుచేయాలని స్పష్టంచేశారు. సురక్షిత ఆహారం తీసుకునే విషయంలో, తనిఖీల నిర్వహణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా ఫుడ్ లైసెన్సులు తీసుకుని తమ కార్యకలాపాలు కొనసాగించేలా కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరంగా నిఘా పెంచామని వెల్లడించారు.

# ఏడాదికి రైతులకు మొత్తం రూ.20,000 ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి)



అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో సుమారు రూ. 6,309 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఇప్పుడు మూడో విడత నిధులను పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతి రైతు ఖాతాలో రూ. 6,000 జమ చేస్తున్నామని వెల్లడించారు.

ఏడాదికి రూ. 20,000 ఆర్థిక సాయం కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఏడాదికి రూ. 6,000 ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం "అన్నదాత సుఖీభవ" కింద రూ. 14,000 అందిస్తోందన్నారు. దీంతో ప్రతి రైతుకు ఏడాదికి మొత్తం రూ. 20,000 ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. ఈ సాయం మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది రైతులకు లబ్ధి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని మంత్రి వెల్లడించారు. రైతులకు ఎరువులు సబ్సిడీ ధరలకు అందిస్తూ, వ్యవసాయ పరికరాలు రాయితీలపై అందజేస్తూ సాగులో సాంకేతికతను పెంచుతున్నామని తెలిపారు.

**ప్రాజెక్టులతో సాగునీటి విస్తరణ :** పోలవరం, వెలిగొండ వంటి ప్రధాన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి చివరి ఎకరా వరకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకువచ్చి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చామని పేర్కొన్నారు.

**ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు :** రైతులు ధాన్యం అమ్మిన వెంటనే 24 గంటల్లోనే వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు నెలల తరబడి డబ్బుల కోసం ఎదురుచూడాల్సి వచ్చేదని విమర్శించారు. ప్రకృతి విపత్తుల్లోరైతులకు అండ ప్రకృతి విపత్తుల సమయంలో ఇన్పుట్ సబ్సిడీగా సుమారు రూ. 310 కోట్లు చెల్లించామని తెలిపారు. ఉల్లి, కోకో సహా ఇతర పంటలకు ధరల స్థిరీకరణ నిధి కింద రూ. 588 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్నామని, 2026--27 రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 53,752.12 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు.

**వైసీపీ హయాంలో రైతులకు అన్యాయం :** గత వైసీపీ ప్రభుత్వంలో రైతు సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపారని మంత్రి విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు.

**రైతు పక్షపాతి ప్రభుత్వం కూటమిదే :** రైతులకు అన్ని విధాలుగా దన్నుగా నిలిచి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఆయన స్పష్టం చేశారు.

# నూతన క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే

- **అర్జీలు ప్రాధాన్యత క్రమంలో త్వరగతిన పరిష్కరిస్తాము: మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



**మైదుకూరు( జర్నలిస్ట్ ఫైల్):** మైదుకూరు నియోజకవర్గం ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచించారు. శుక్రవారం మైదుకూరులో ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ప్రజల నుండి వచ్చిన పలు సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎమ్మెల్యే గారు స్వీకరించారు. దరఖాస్తులు సమర్పించే వారు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలతో పాటు అర్జీలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, గృహ నిర్మాణం (హౌసింగ్), విద్యుత్ సమస్యలు తదితర అంశాలపై ప్రజల నుంచి అర్జీలు అందాయి సమస్యలపై సంబంధిత శాఖ అధికారులతో చర్చించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీని ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు

# రైతు సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

రైతులకు ఉపశమనం కలిగించేందుకు ఎరువుల సబ్సిడీల రూపంలో కేంద్ర ప్రభుత్వం రూ. 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రైతుల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని నొక్కిచెప్పారు.

2014కు ముందు కాంగ్రెస్ పదేళ్ల పాలనలో కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) రూపంలో రైతులకు రూ. 6.5 లక్షల కోట్లు చెల్లించగా, ఎన్డీఏ ప్రభుత్వ దశాబ్ద కాలంలో అన్నదాతలకు రూ. 20 లక్షల కోట్లు అందించినట్లు తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో కూడా రైతు సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20వేల ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని మాధవ్ స్పష్టం చేశారు. గౌహతీ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్నిరైతులతో కలిసి వర్చువల్గా వీక్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 2,670 కోట్లను నేరుగా జమ చేయడం కేంద్ర, రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వాల రైతు సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ. 7,500 ఇచ్చి చేతులు దులుపుకోగా, తమ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రెట్టింపు కంటే ఎక్కువగా పెంచి అందిస్తోందని చెప్పారు.

మొత్తంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి మూడు విడతల్లో రూ. 8,985 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయినట్లు పీవీఎన్ మాధవ్ వెల్లడించారు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు వారికి మరింత ఆర్థిక భరోసాను అందిస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, మాజీ శాసనసభ్యుడు పీలా గోవింద్, డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ, అనకాపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వేగంగా బిట్స్ పిలానీ పనులు



(మొదటి పేజీ తరువాయి)

అమరావతి బిట్స్ పిలాని నిర్మాణాలను చేపడుతున్నాం, ఈ క్యాంపస్ పై వచ్చే ఐదేళ్లలో వెయ్యికోట్ల పెట్టుబడి పెడతాం" అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికతకు అనుగుణంగా నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణంలో గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ వంటి పర్యావరణహిత విధానాలను పాటిస్తున్నాం. అమరావతి బిట్స్ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ గా ఉండబోతోంది. అధునాతన సాంకేతికలతో పాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి కోర్సులు కూడా ఇక్కడ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు బిట్స్ ప్రతినిధులు తెలిపారు. బిట్స్ నిర్మాణ ప్లాన్లను పరిశీలించిన మంత్రి లోకేష్ సంతృప్తి వ్యక్తంచేశారు. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# బి.మఠం మండల బీజేపీ ఒబిసి అధ్యక్షులుగా సారె రామానాయుడు

- **మండల ఓబీసీ అధ్యక్షులు గా సారె రామానాయుడు**



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ): బ్రహ్మంగారిమఠం మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా సారె రామ నాయుడును నియమించి సాదరంగా ఆహ్వానించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం ఆయన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ బి.మఠం మండలంలో పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన సారె రామానాయుడుని దుశ్శాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటనాయుడు ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య బి.మఠం మండల బిజెపి అధ్యక్షులు చంద్ర ఓబులరెడ్డి బుసెట్టి సుధాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే పుట్టా



కడప (జర్నలిస్ట్ ఫైల్ ): యోగివేమన యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ ని కడపలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు.

## చెంచుపేట బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన భవనంలో ప్రారంభం



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థకు ఖాతాదారులే మార్కెటింగ్ అధికారులుగా తోడ్పడుతున్నారని, ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడంలో తమ సిబ్బందిచిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారని విజయవాడ జోనల్ మేనేజర్ ఎమ్ వివి. బంగార్రాజు బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను వివరించారు. స్థానిక చెంచుపేటలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఫస్ట్ ఫ్లోర్ నుండి, గ్రౌండ్ ఫ్లోర్ కు మార్పు చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం, నూతన భవనంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులతో పాటు, తెనాలి డిఎస్పీ. బి. జనర్ధనరావు, మున్సిపల్ కమీషనర్ జె. రామ అప్పలనాయుడు, కుమార్ పంప్స్ అధినేత కొత్తసుబ్రహ్మణ్యం, డబుల్ హార్స్ సంస్థల అధినేత మునగాల శ్యామ్, బ్యాంక్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ దనావత్ కిషన్, డిప్యూటీ జోనల్ మేనేజర్ నబదీప్ మొహంతి, కాకతీయ బ్యాంక్ చైర్మన్ డిఎల్. కాంతారావు, పంచాయితీరాజ్ అధికారి జివిఎస్. గుప్త, తదితరులు ప్రారంభో?త్సవ వేదుకలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంక్ తరపున అతిధులను ఘనంగా సత్కరించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా అంతర్జీయంగా కూడా 28దేశాలలో ఖాతాదారులకు, నమ్మకమైన సేవలు అందిస్తున్నట్లు అధికారులు బ్యాంక్ ద్వారా చేపడుతున్న సేవలను వివరించారు. మూడు దశాబ్దాలుగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల శ్రేయోభివృద్ధి కోసం సేవలందిస్తు, రాష్ట్రంలొ 170శాఖలు, దేశంలొ5500 శాఖలుగా విస్తరించినట్లు అధికారులు, తమ బ్యాంక్ సేవలను వివరించారు.

## జాబ్ కార్డుదారులు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలి



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :ఉపాధి హామీ జాబ్ కార్డుదారులు ఉపాధి హామీ పథకాన్ని విరివిగా వినియోగించు కోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి. శంకర్ అన్నారు. జిల్లాలో వ్యవసాయ పనులు దాదాపు ముగిసాయనీ ఉపాధి హామీ పనులపై దృష్టి సారించాలని కోరారు. శుక్రవారం గుంటూరులో గుంటూరు క్లస్టర్ ఉపాధి హామీ సిబ్బందితో జగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పంట సీజన్ నాటికి గ్రామాలలో ఫీల్డ్, ఫీడర్ చానెల్ పూడిక తీత పనులను చేపట్టి కాలువలని సిద్ధం చేయాలన్నారు. మరొక 17రోజులలో ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఈ సంవత్సరానికి జిల్లాకు కేటాయించిన 21 లక్షల పని దినాల లక్ష్యాన్ని పూర్తి చేయడానికి ఉపాధి శ్రామికులకు గ్రామాలలో పనులు జరుగుతున్నాయన్న సమాచారాన్ని చెరవేసి వారు పనులకు హాజరైయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయన్న ముందస్తు సమాచారం ఉన్నందున పని ప్రదేశాలలో మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయడం వంటి మౌలిక అవసరాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ పథక సంచాలకులు బి. శ్యామలా దేవి, గుంటూరు క్లస్టర్ మరియు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే నసీర్ కృషి

- లాలాపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి నిధుల కేటాయింపు
- తాజాగా రూ.57 లక్షల విలువైన చెక్కు అందించిన దాత డాక్టర్ వెంకట సుబ్బారావు
- త్వరలో ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :గుంటూరు తూర్పు నియోజెకవర్గాలోని లాలాపేటలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ చేసిన కృషి ఫలించింది. ఆలయ నిర్మాణానికి 2 కోట్ల రూపాయల నిధులు అవసరమని ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఈ మేరకు సీఎస్ఎఫ్ నిధులు రూ. 1.33కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో గుంటూరు నగరంలోని పద్మావతి హాస్పిటల్స్ వైద్యులు వీరంగంధం వెంకట సుబ్బారావు రూ.57 లక్షల విలువైన చెక్కులు ఎమ్మెల్యే నసీర్కు శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆలయాల నిర్మాణానికి దాతల కృషి అభినందనీయమని చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆలయాల విధ్వంసానికి పూనుకున్నారని ఎమ్మెల్యే నసీర్ విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూల తయారీలో కల్తీలాంటి మహాపచారానికి వైసీపీ నేతలు పాల్పడ్డారని మండిపడ్డారు. ప్రభుత్వంలో అన్ని ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆలయాల పవిత్రతను కాపాడేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 9 వేలకుపైగా ఆలయాల అభివృద్ధికి సుమారు రూ.772 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. 361 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.500 కోట్లు మంజూరు వేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 5,523 చిన్న దేవాలయాలకు నెలకు రూ.10 వేల చొప్పున ధూపదీప నైవేద్యాల కోసం అందిస్తున్నట్లు చెప్పారు.

# "హలో బీసీ-చలో ఢిల్లీ"వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- ఓబిసిల వర్గీకరణ పై స్పష్టత ఉండాలి
- రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్
- జన గణన ఫార్మేట్లో బీసీలను చేర్చాలి
- బీసీ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలి



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జనగణన ఫార్మేట్ లోని సుదీర్ఘ 33 అంశాల ప్రశ్నావళిలో 12వ కాలమ్ గా ఎస్సీ/ఎస్టీ/ఇతర వర్గం అని మాత్రమే ఉన్నాయని,తప్పనిసరిగా వాటితో పాటు ఓబీసీ వర్గ కాలమ్ జేర్చి,ఓబీసీలకు సామాజిక న్యాయాన్ని చేకూర్చాలంటూ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కేంద్రాన్ని కోరారు. ఈరోజు స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో "హలో బిసి-ఛలో ఢిల్లీ" గోడ పత్రికను ఆవిష్కరిస్తూ ఆ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ,అనేక దశాబ్దాలుగా జాతీయస్థాయిలో ఓబీసీ సంఘాల పోరాటాల విజయం గా, ఈసారి జరిపే జనగణనతో పాటే సమగ్ర కులగణన జరిపేందుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదించడం ఓబీసీ సమాజం హర్షిస్తుందన్నారు.కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జనగణన ఫార్మేట్లో ఓబీసీ కాలమ్ లేకపోవడం విచారకరమన్నారు. జనగణన ఫార్మేట్ లో ఓబీసీ కాలమ్ లేకపోతే వివిధ ఓబీసీ కులాల విడివిడి జనాభా గాని, మొత్తం ఓబీసీల జనాభా గాని తెలియదన్నారు. వివిధ కులాల ఓబీసీల జనాభా తెలియకుండా వివిధ పథకాల ద్వారా రాయితీలు-రిజర్వేషన్లను ప్రభుత్వాలు ఎలా నిర్ధారించి-అమలు చేయగలుగుతారని కేంద్రాన్ని ప్రశ్నించారు. అందుకే తప్పనిసరిగా ఓబీసీ కాలమ్ జనగణన ఫార్మేట్లో ఉండాలని,ఓబీసీ సంఘాలన్నీ ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయన్నారు. అందుకోసమే ఈ నెల 23వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జాతీయస్థాయి "మహా ధర్నా"ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు"హలో బిసి-చలో ఢిల్లీ"కార్యక్రమ జయప్రదం కోరుతూ ఈరోజు గోడపత్రికను ఆవిష్కరించామన్నారు. ఈ మహా ధర్నాను జయప్రదం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ గోడపత్రిక ద్వారా విస్తృత ప్రచారం చేస్తామన్నారు. అన్ని ఓబీసీ సంఘాల నాయకులు-కార్యకర్తలు పెద్ద ఎత్తున ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగు మహాధర్నాలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా శంకరరావు మొత్తం బీసీ సమాజానికి విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షులు ఎంబిసి మూర్తి,కార్యనిర్వాహక అధ్యక్షులు గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర బీసీ నాయకులు అంగడాల పూర్ణచంద్రరావు, ఈడే అశోక్ కుమార్ గౌడ్, మేకా వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు, ఆల శివాజీ, జి జయలక్ష్మి, కిరణ్, ధనుంజయ్ పలువురు బీసీ నాయకులు పాల్గొని ఢిల్లీ మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ ప్రసంగించారు.

# దళిత యువకుల మరణాల వెనుక రహస్యాలు వెల్లడించాలి

- దీక్షకు మద్దతు తెలిపిన బుడగ సంఘాల నాయకులు
- నిందితులను శిక్షించేంతవరకు దీక్షలు కొనసాగుతాయి
- జాతీయ నేత మున్నంగి నాగరాజు



బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్ ): మండల పరిధిలోనే గత నెల 5ఒ6 వ తేదీల్లో మాదిగ కులానికి చెందిన దళిత యువకులు హత్య చేసి మరణాల కింద ప్రజలను నమ్మించాలని ముమ్మాటికీ ఈ హత్య నని ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఐదు రోడ్లు కూడలి నందు 14 రోజుకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి ఈ దీక్షకు మద్దతుగా బుడగ సంఘాల నాయకులు జమ్మయ్య వారి కుల సంఘాల నాయకులతో దీక్షలో మద్దతు 14వ రోజులకు రిలే నిరాహార అవార్డు గ్రహీతమందకృష్ణ మాదిగ ఇచ్చిన ఆదేశాల మేరకు దీక్షలు కొనసాగించాలని తెలపడంతో అందులో భాగంగానే 14 రోజుకు రిలే నిరాహారదీక్షలు చేరాయి అందులో భాగంగానే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్రంపల్లి జ్ఞానేశ్వర్ రావు, ప్రజా సంఘాల మద్దతుతో కొనసాగుతున్నాయి అందులో భాగంగానే ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు సంఘీభావం తెలిపి వారికి మద్దతుగా నిలిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 5 6 తేదీల్లో ఇద్దరు దళితుల యువకుల మరణాలపై రాజకీయ నాయకులు జోక్యంతో హత్యలను ప్రమాద శాతంతో మరణించారని తప్పుడు సమాచారం దళితే ఒకలకు అన్యాయం జరుగుతుందని వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముమ్మాటికీ అవి హత్యలేనని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లిన? అధికారుల హామీలు ఇస్తున్నారు కానీ దళితులకు కుటుంబాలకు న్యాయం జరగడం లేదని రిలే నిరాహార దీక్షలు కొనసాగించాలని బ్రహ్మంగారిమఠంలో 14 రోజులకు దీక్షలు చేరాయి
ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్రేకం చేస్తామని వారు హెచ్చరించారు ఈ దీక్షలకు దీక్షలో కూర్చున్న బుడగ సంఘాల నాయకులు తొటి జమ్మ క్క నాగరాజ్ సుంకయ్య చిన్న, వారికి సంఘీభావం తెలియజేసిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, నారాయణ చలపతి పుల్లయ్య చెన్నయ్య ఓబయ్య,, తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ మాసం సందర్భంగా పేదలకు వస్త్రాల పంపిణీ



- పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ) :గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 22వ డివిజన్‌లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని టీడీపీ నాయకులు సయ్యద్ చాంద్ మాతృమూర్తి జ్ఞాపకార్థం నిర్వహించిన పేదలకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సహనం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. ఈ పవిత్ర నెలలో పేదలను ఆదుకునే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. సయ్యద్ చాంద్ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఈ విధంగా పేదలకు సహాయం చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశంసించారు.

## అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ):వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల లో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' మూడో విడత కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని పథకం ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. వినుకొండ నియోజకవర్గం 45,898 మంది రైతులకు కాను 25,62,44000 కోట్లు రైతుల ఖాతాల్లోకి నేరుగా ప్రభుత్వం జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం చెక్కును చీఫ్ విప్ జీవీ రైతులకు అందజేశారు. తొలిత నూజెండ్ల గ్రామంలో నిమ్మ తోటను సందర్శించి, సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు బాలల పరిరక్షణపై అవగాహన సదస్సు



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు ఆర్టిసి బస్ స్టేషన్ ప్రాంగణంలో బస్ డ్రైవర్స్, కండక్టర్లు కు బాలల పరిరక్షణ పై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు
ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ బాలలను రక్షించాలి అని, సమాజంలో అందరం సమానమే అని, ప్రతి ఒక్కరు తమ వంతు భాధ్యతగా బాలల హక్కులను అందించాలని, బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలనకు సహకరించాలని, బాలల దోపిడీని నిరోధించాలని, బాలలు మాధకద్రవ్యాల వినియోగం వలన అనేక అనారోగ్య ప్రభావం ఉందని, బాలలు దేశ సంపద అని బాలలను రక్షించుకోవడం మన సామాజిక బాధ్యత అని అన్నారు
బాలలు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు.
ముఖ్యంగా యువత వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందన్నారు, మత్తు పధార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని, మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. ప్రతి ఒక్కరు మనకెందుకు అని అనుకోకూడదు అని సామజిక బాధ్యతతో మాదకద్రవ్యాల నిర్మూలన కు సహకరించాలని, ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను మరియు యువత ను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చు అని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడు లో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసింది అని ఈ లాంటి సమస్యల తో ఉన్నవిద్యార్థులకు, యువతకు నూజివీడు మండలం పొలసానపల్లి లో ఏర్పాటు చేసిన " బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చు అని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని అన్నారు.
ఈ కార్యక్రమములో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ బి రమేష్, ఆర్టీసీబస్ స్టేషన్ డిపో మేనేజర్ ఎన్ వి ఎస్ రామకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ నరసింహారావు, సూపరెండెంట్ మంగమ్మ, బస్ డ్రైవర్స్, కండక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# కలిసి పనిచేస్తేనే నూతన ఆవిష్కరణలు సాధ్యం

- జీనోమిక్స్ మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్, సీఈవో డాక్టర్ రత్నగిరి
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన సెంటర్ ఫర్ అడ్వాన్స్ జీనోమిక్స్ రీసెర్చ్ సెంటర్



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :విజ్ఞాన శాస్త్ర పరిశోధనలకు విద్యాసంస్థలు, పరిశ్రమలు కలిసి పనిచేసినప్పుడే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని హైదరాబాద్‌లోని జీనోమిక్స్ మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్, సీఈవో డాక్టర్ రత్నగిరి పోలవరపు తెలిపారు.
గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ బయోఇన్ఫర్మాటిక్స్ ఆధ్వర్యంలో "ప్లాంట్ సైన్స్ కొలోక్వియమ్" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి కాన్ఫరెన్స్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.
కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసి కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. అదే విధంగా "బయోటెక్నాలజికల్ ప్రొడక్షన్ ఆఫ్ బయోఆక్టివ్ ఫైటోకెమికల్స్ ఆఫ్ మెడిసినల్ వ్యాల్యూ" అనే పుస్తకాన్ని కూడా విడుదల చేశారు. అనంతరం జీనోమిక్స్ సీఏఆర్ఎల్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు విజ్ఞాన్స్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కన్సార్టియం సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ జీనోమిక్స్ రీసెర్చ్ సెంటర్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రత్నగిరి పోలవరపు మాట్లాడుతూ జీనోమిక్స్ కార్ల్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సార్టియం ల్యాబొరేటరీ ప్రారంభం శాస్త్రీయ పరిశోధనలకు, బయోటెక్నాలజీ రంగ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఒక సంస్థను ప్రారంభించడం అనేది కేవలం వ్యాపార ఆలోచనతో మాత్రమే సాధ్యం కాదని, దానికి స్పష్టమైన లక్ష్యం, పక్కా ప్రణాళిక, కృషి మరియు నిబద్ధత అవసరమని తెలిపారు. ఏ వ్యాపారం ప్రారంభించినా ముందుగా స్పష్టమైన కాన్సెప్ట్ మరియు ఐడియా ఉండాలని, ఆ ఆలోచనను కార్యరూపం దాల్చే విధంగా క్రమబద్ధంగా పని చేయాలని సూచించారు. మనం రూపొందించే ఉత్పత్తి లేదా సేవ నాణ్యతతో కూడినదిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలంటే సరైన భాగస్వాములను ఎంపిక చేసుకోవడం కూడా చాలా ముఖ్యమని తెలిపారు. సమన్వయం, అంకితభావం, దృఢ సంకల్పం ఉంటే చిన్న ఆలోచన కూడా పెద్ద సంస్థగా ఎదగగలదని పేర్కొన్నారు. ఒక ఆలోచనను అమలు చేసే సమయంలో దానిపై సంపూర్ణ దృష్టి పెట్టి కష్టపడి పనిచేస్తేనే విజయాన్ని సాధించగలమని యువ పరిశోధకులు, విద్యార్థులకు సూచించారు. బయోటెక్నాలజీ, ప్లాంట్ సైన్స్ రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు వైద్యరంగం, ఔషధ తయారీ, వ్యవసాయ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులు పరిశోధనా పరమైన దృక్పథాన్ని పెంపొందించుకుని నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన జబల్‌పూర్‌లోని మంగళయాతన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేఆర్ఎస్ సాంబశివరావు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్--ఏఐ) వినియోగం రోజురోజుకూ పెరుగుతూ పంటల అభివృద్ధి మరియు సుస్థిర వ్యవసాయానికి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. పంటల దిగుబడిని పెంచడం, వ్యాధులను ముందుగానే గుర్తించడం, నేల నాణ్యతను విశ్లేషించడం, వాతావరణ మార్పులను అంచనా వేయడం వంటి అనేక అంశాల్లో ఏఐ సాంకేతికత రైతులకు ఎంతో సహాయపడుతోందని వివరించారు. ఏఐ ఆధారిత సాంకేతిక పద్ధతుల ద్వారా పంటలలో వ్యాధులు, పురుగు మందుల ప్రభావం వంటి సమస్యలను త్వరగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. దీంతో రైతులు సమయానికి సరైన నిర్ణయాలు తీసుకుని పంట నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు.
అలాగే నేలలో పోషకాలు, నీటి అవసరం వంటి అంశాలను విశ్లేషించి పంటలకు అవసరమైన ఎరువులు, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి కూడా ఏఐ సాంకేతికత ఉపయోగపడుతుందని చెప్పారు. వ్యవసాయ రంగంలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంతో పాటు పంటల నాణ్యతను మెరుగుపరచవచ్చని తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కూడా ఏఐ ఆధారిత విశ్లేషణలు రైతులకు ముందస్తు సమాచారం అందించి సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాయని చెప్పారు. శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరియు విద్యార్థులు కలిసి వ్యవసాయ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలకు కృషి చేయాలని సూచించారు.
భవిష్యత్తులో వ్యవసాయ రంగ అభివృద్ధిలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషించనుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ కేపీఎంఎస్‌వీ పద్మశ్రీ మాట్లాడుతూ మొక్కలలో జరిగే జీవక్రియలలో ఆల్టర్నేటివ్ ఆక్సిడేజ్ అనే ఎంజైమ్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ముఖ్యంగా కాంతి ప్రభావంలో మొక్కల శ్వాసక్రియ మరియు శక్తి ఉత్పత్తి ప్రక్రియలను సమతుల్యం చేయడంలో ఈ ఎంజైమ్ ప్రభావం ఎంత ముఖ్యమో తన పరిశోధన ద్వారా వివరించారు. ఈ రెండు రోజుల జాతీయస్థాయి కాన్ఫరెన్స్‌లో దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ప్లాంట్ సైన్స్, బయోటెక్నాలజీ రంగాల్లో తాజా పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానంపై తమ పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ కేపీఎంఎస్‌వీ పద్మశ్రీ, మైసూరులోని సీఎస్ఐఆర్--సీఎఫ్‌టీఆర్ఐ ప్లాంట్ సెల్ బయోటెక్నాలజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఆర్. వి. శ్రీధర్, బాపట్ల జిల్లాలోని కూచిపూడికి చెందిన డాక్టర్ మేక జగన్‌మోహన్‌రావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, పరిశోధన సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# పవిత్ర శుక్రవార ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** పవిత్ర రంజాన్ మాసంలో కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని, ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన, వెంకట్రావ్ అభినందనీయులని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నిర్వాహకులకు, ముస్లీమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆటోనగర్ లోని మెయిన్ రోడ్ లో, శుక్రవారం తెల్లగడ్ల వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భం ఆటోనగర్ వాసులు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు సాదర స్వాగతం పలికారు. ఇఫ్తార్ విందు ప్రారంభించిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముస్లీమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా సోదర భావంతో అందరు ఈకార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. బిసిసంక్షేమ సంఘ రాష్ట్ర అద్యక్షులు కేశన శంకర్రావు ముస్లీమ్ సోదరులకు, ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన వెంకట్రావ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

**టి ఎమ్ సి క్లబ్ సెంటర్..**

స్థానిక నందుల పేట టిఎమ్ సి క్లబ్ సెంటర్ లో, మండల తెలుగుయువత అద్యక్షులు శాఖమూరి సురేంద్ర, తౌసీ పర్నీచర్స్ నిర్వాహకుల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తాలుత చీరెలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అనంతరం ఇఫ్తార్ విందు పంపిణీ చేసి నిర్వాహకుల సేవా దృక్పదాన్ని ప్రశంశించారు. కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు, ముస్లీమ్ సోదరులు, టిడిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వంపై జగన్ కుట్రలు

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఓర్చుకోలేక అసత్య ప్రచారాలకు దిగుతున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీసేలా జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

జగన్ గత పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని యామిని శర్మ పేర్కొన్నారు. విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై సొంత స్టిక్కర్లు వేసుకుని క్రెడిట్ దోచుకోవడం వంటి నీతిమాలిన చర్యలకు గతంలో జగన్ పాల్పడ్డారని తెలిపారు.

గడిచిన రెండేళ్లలో కేంద్ర సహకారం, సమర్థవంతమైన పాలనతో ఆంధ్రప్రదేశ్ దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ముందుకు సాగుతోందని ఆమె అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సక్రమంగా అందుతున్నాయా అన్న విషయాన్ని ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశాల ద్వారా సమీక్షిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారని చెప్పారు.

పీఎం కిసాన్ సమ్మాన్, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలపై వైసీపీ తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని యామిని శర్మ సూచించారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా మహా కవయిత్రి మొల్ల జయంతి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ) :** మహాకవయిత్రి అతుకూరి మొల్ల జయంతిని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 6వ మండలంలోని కుమ్మరి శాలివాహన కాలనీలో జరిగిన కార్యక్రమానికి ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షుడు తురకా రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జి తుల్లిమిల్లి రామకృష్ణ, గుంటూరు జిల్లా ఇన్‌చార్జి బలివాడ పట్నాయక్ కుమార్, హాజరయ్యారు. అలాగే శాలివాహన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ల బసవేశ్వరరావు, ఇందుర్తి శివన్నారాయణ, చిరతన గుండ్ల భూలక్ష్మి తదితర కుల పెద్దలు, నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తురకా రామారావు మాట్లాడుతూ మట్టి మన సంస్కృతి, జీవన విధానానికి ప్రతీక అని పేర్కొన్నారు. మట్టిని కళగా మలిచి సమాజానికి అవసరమైన పాత్రలను అందించిన కుమ్మరి వృత్తి గొప్ప సంప్రదాయమని తెలిపారు. అలాంటి సంప్రదాయంలో పుట్టి వెలుగొందిన మహాకవయిత్రి మొల్లమాంబ జయంతిని జరుపుకోవడం గర్వకారణమన్నారు.

జోనల్ ఇన్‌చార్జి తుల్లిమిల్లి రామకృష్ణ మాట్లాడుతూ మొల్లమాంబ జీవితం నేటి మహిళలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఆమె సాధించిన విజయాలు మహిళలందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించిన మొల్లమాంబ ఎటువంటి ప్రత్యేక విద్య లేకపోయినా శ్రీరాముడిపై భక్తితో సరళమైన తెలుగులో రామాయణాన్ని రచించడం గొప్ప విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శులు నల్లిపోయిన సాయి కృష్ణ, ముద్రబోయిన నాగరాజు, దేశ సత్యనారాయణ, నారాయణరెడ్డి, మీడియా కన్వీనర్ మోహన్ బాబు, సోషల్ మీడియా కన్వీనర్ గోపి, మండల అధ్యక్షుడు లంక రవిశంకర్, కోశాధికారి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పల్లపు విజయ్ కుమార్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శుద్ధమయిన నీటికి స్వచ్ఛమయిన సంకల్పం

- కల ప్రజలది సాకారం మంత్రి కింజరాపు అచ్చెన్నది
- ఎన్నికల హామీకి తుది రూపు
- 1202 కోట్ల రూపాయలతో నిధులు విడుదల
- టెక్కలి, నర్సన్నపేట దాహార్తి తీరనున్న వైనం
- జల జీవన్ మిషన్ తాగునీటి కష్టాలకు చెక్
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అచ్చెన్న కృతజ్ఞతలు



**నిమ్మాడ, (జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంకల్పంలో భాగంగా టెక్కలి, నర్సన్నపేట నియోజకవర్గాల ప్రజల దాహార్తి తీర్చేందుకు జల్ జీవన్ మిషన్ నిధులు మంజూరు కావడం నిజంగానే ఈ ప్రాంత వాసులకు శుభవార్త. 1202 కోట్ల రూపాయలతో రెండు నియోజకవర్గాలకూ శుద్ధమయిన జలం అందించేందుకు సంబంధిత నిధుల విడుదలకు ఇవాళ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో ఎన్నికల నాడు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యకు తెరపడింది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. మొత్తం 497 గ్రామాలకు సంబంధించి గొట్టా బ్యారేజ్ నుంచి తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

టెక్కలి నియోజకవర్గ ప్రాంత ప్రజలకు రోజుకు 42 మిలియన్ లీటర్లు అందించడమే లక్ష్యంగా సంబంధిత జల్ జీవన్ మిషన్ అన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంలో భాగంగా పనిచేయనుంది. ఈ పథకంలో భాగంగా 12 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా సమస్య పరిష్కారం కానుంది. దీంతో నియోజకవర్గ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. వాస్తవానికి గత ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన సంబంధిత జల్ జీవన్ మిషన్ పనులు..ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు సుదీర్ఘ కాలంగా చేసిన కృషి ఫలితంగా ఊపందుకోనున్నాయి. ఈ..నేపథ్యంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించడం ముఖ్యంగా వేసవి వేళలలో ప్రజల దాహార్తి తీర్చడమే ప్రథమావధిగా తాను పనిచేస్తున్నానని మంత్రి అచ్చెన్న చెబుతున్నారు. ఈ విషయమై ఇంజినీరింగు అధికారులతో మరియు క్షేత్ర స్థాయి సిబ్బందితో నిరంతరం చర్చించారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ప్రాజెక్టు కొలిక్కి తెచ్చేందుకు క్షేత్ర స్థాయిలో అవరోధాల తొలగింపునకు మంత్రి అచ్చెన్న కృషి సాగించారు. మంత్రి తీసుకున్న చొరవ కారణంగానే కేంద్రం న నుంచి నిధులు రావడం అందుకు రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదం రావడం చకచకా జరిగిపోవడంతో ఇప్పుడిక పనులు ప్రారంభం కావడమే తరువాయి. అందుకు తగ్గ ప్రణాళికలు సైతం మంత్రి అచ్చెన్న సిద్ధం చేశారు. సత్వరం పనులు ప్రారంభించి తక్కువ సమయంలో పనులు పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని మంత్రి అచ్చెన్న ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేసవి రాకమునుపే జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభించి, సత్వరమే వాటిని పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నది మంత్రి అచ్చెన్న యోచన.

ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించి గ్రామాలకు ఎటువంటి తాగునీటి సమస్యా లేకుండా జల్ జీవన్ మిషన్ (కేంద్ర ప్రాయోజిత పథకం) ద్వారా నిధులు తీసుకుని వచ్చి ఎక్కడా ఎటువంటి జాప్యం తలెత్తకుండా పనులు చేయించాలని మంత్రి అచ్చెన్న భావిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా శుద్ధ జలాలు అందించే ప్రక్రియలో భాగంగా.. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఎన్నికల వేళ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ క్షేత్ర స్థాయిలో ప్రతి గ్రామానికీ శుద్ధ జలం అందించాలన్న సంకల్పంతో .. మొత్తం 1202 కోట్ల రూపాయల నిధులతో అటు నర్సన్నపేటకూ, ఇటు టెక్కలికీ నిధులు అందిస్తూ ఏక కాలంలో రెండు నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి అచ్చెన్న తీసుకున్న చొరవ సత్ఫలితాలు ఇచ్చింది. దీంతో కేవలం మాటలు చెప్పి కాలక్షేపం చేయడం అన్నది తన పని కాదని, సంకల్పంతో పనిచేసి ప్రజల దాహార్తిని తీర్చడమే తన లక్ష్యమని మంత్రి అచ్చెన్న మరోసారి నిరూపించారని నియోజకవర్గం ప్రజలూ, స్థానిక కూటమి నాయకులూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బూత్ స్థాయి నుంచి కార్యకర్తల బలోపేతంపై బీజేపీ దృష్టి

- బీజేపీ ప్రశిక్షణ మహా అభియాన్‌లో కార్యకర్తలకు శిక్షణ



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ) :** పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026 కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలం పాలడుగు గ్రామంలోని జీఎస్ఆర్‌కే కళ్యాణ మండపంలో రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఎస్కే బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలకు పలు అంశాలపై మార్గదర్శనం చేశారు.

"మన్ కీ బాత్", "చేరువ", "మన ఊరు--మన జెండా", "జనతా వారిధి" వంటి అంశాలపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు కార్యకర్తలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.

జాతీయ స్పైసెస్ బోర్డు సభ్యుడు కొత్తూరు వెంకట సుబ్బారావు పార్టీ చరిత్ర, సాధించిన విజయాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో విస్తరించాల్సిన అవసరాన్ని వివరించారు.

"కార్యకర్త విస్తరణ" అంశంపై బీజేపీ రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ డిపార్ట్మెంట్ ప్రముఖ్ పాలపాటి రవికుమార్ శిక్షణ ఇచ్చారు. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ బలం పెంచేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణ, గ్రామాల్లో పర్యటనలపై సూచనలు చేశారు.

బీజేపీ రాష్ట్ర ఐటీ హెడ్ మకుటం శివ సోషల్ మీడియా వినియోగంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలతో పాటు సరల్ యాప్, నరేంద్ర మోదీ యాప్ వినియోగాన్ని వివరించారు.

ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు, జిల్లా కార్యదర్శి మరియు నియోజకవర్గ ఇన్‌చార్జి మార్తా నరేంద్ర, జిల్లా కోశాధికారి ఆమతి వెంకటరమణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే. నారాయణరెడ్డి, మండల పదాధికారులు, క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం వర్సిటీలో కోడ్ ఫర్ హర్

- మహిళల సమస్యల నివారణకు ప్రత్యేక హ్యాకథాన్
- పోటీల్లో పాల్గొన్న 500 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్ ) :** ఏపీ ఎస్ఆర్ ఎం యూనివర్సిటీలో శుక్రవారం గూగుల్ డెవలపర్ గ్రూప్స్ సహకారంతో ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక హ్యాకథాన్ పోటీలను నిర్వహించారు. యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కోడ్ ఫర్ హర్ పేరిట ఈ పోటీలు జరిగాయి. హ్యాకథాన్ పోటీల్లో 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యూనివర్సిటీ డీన్ ఆచార్య సీ వీ టామితో పాటు ప్రొఫెసర్ ప్రియాంక వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రత్యేక యాప్ లేదా సాఫ్ట్వేర్లను తయారు చేయడమే కాకుండా సరైన నివారణ మార్గాలను తెలియజేయాలని పేర్కొంటూ హ్యాకథాన్ పోటీలను నిర్వహించారు.

డీన్ డాక్టర్ సి.వి టామీ మాట్లాడుతూ ఈ తరహా హ్యాక దాన్ ను ఆర్గనైజ్ చేయడం వల్ల విద్యార్థుల్లో ఆలోచనాశక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వర్చువల్ హెల్త్ కేర్ అసిస్టెంట్ అండ్ అడ్వాన్స్డ్ సపోర్ట్ యాప్ ను తయారు చేసిన బిటెక్ థర్డ్ ఇయర్ విద్యార్థి హేమంత్ కృష్ణ వర్దన్ ను నిర్వాహకులు సత్కరించారు. అదేవిధంగా కోడ్ టెక్ అనే అంకుర సంస్థకు రూపకల్పన చేసిన బీఎస్సీ విద్యార్థిని పల్లవి నాగసముద్రం ను కూడా శాలువాతో సత్కరించారు.

ఈ పోటీలలో ఎర్రర్ స్లేయర్స్ టీం మొదటి బహుమతిని, అగస్త్య పాండే టీము రెండవ బహుమతిని దక్కించుకున్నారు.

వీరికి రూ.3500, రూ 2,500 చొప్పున నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. డాక్టర్ నాగ స్రవంతి కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వందన స్వామి, డాక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్రంలో పేదరికం నిర్మూలన లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర విజన్ - 2047 పీ 4 నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి చీఫ్ విప్ జీవీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని అన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరగాలంటే ఆర్థిక ప్రగతికి బాటలు వేసి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో తాము శివశక్తి లీల అండ్ అంజన్ ఫౌండేషన్ ద్వారా 100 అత్యంత పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు.

సీఎం పిలుపుమేరకు రాష్ట్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్థిక బలవంతులు పేదల కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రతి గ్రామం నుండి ముందుకు వచ్చి పేదల కుటుంబాలను దత్తత తీసుకొని వారిని బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలని కోరారు. వినుకొండ నుండి చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ అమరావతి రాజధాని ప్రాంతాలకు నాలుగు లైన్ల జాతీయ రహదారి సౌకర్యం వస్తుందని తద్వారా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండేందుకు సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 ను ప్రవేశ పెట్టడం జరిగిందని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా డ్వామ పిడి, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అరణ్ములలో క్రైస్తవ సంఘాలతో భేటీ అయిన బీజేపీ నేత జయప్రకాష్





**నేషనల్ డెస్క్ (జర్నలిస్ట్ ఫైల్) :** కేరళం రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అరణ్ముల నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి ఆ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి వల్లూరు జయప్రకాష్ నారాయణ చురుకుగా పనిచేస్తున్నారు. క్రైస్తవ సంఘాల మద్దతు పొందేందుకు ప్రత్యేకంగా ప్రయత్నాలు ప్రారంభించారు.

ఈ నేపథ్యంలో శుక్రవారం కేరళ ప్రవాస యోజనలో భాగంగా అరణ్ముల మండలం ఆర్ముల కోట ప్రాంతం, తోటపురిచేది గ్రామపంచాయతీ పరిధిలో పలువురు క్రైస్తవ ప్రముఖులను కలుసుకున్నారు. జాన్సన్ చర్చి ఆఫ్ గాడ్ పాస్టర్, మోరియా మాతోమా చర్చి ఫాదర్ జీను, తోటపుచేరికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మాథ్యూ వుమెన్‌ను కలిసి రానున్న ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

అలాగే వి.బి.జి. రామ్‌జి కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం పనిదినాలను 125 రోజులకు పెంచిన నిర్ణయంపై వారు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీకి మద్దతు కోరిన జయప్రకాశ్ అభ్యర్థనపై వారు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# కేరళం ఎన్నికల దృష్ట్యా తోడుపుల్లాలో బీజేపీ కార్యాచరణ



- తోడుపుల్లాలో బీజేపీకి ప్రముఖుల మద్దతు కోరిన తాడువాయి రామకృష్ణ

**నేషనల్ డెస్క్(జర్నలిస్ట్ ఫైల్) :** రానున్న కేరళం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ బలోపేతంపై పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా తోడుపుల్లా అసెంబ్లీ నియోజకవర్గానికి బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితుడైన ఆంధ్రప్రదేశ్ బీజేపీ నాయకుడు తాడువాయి రామకృష్ణ స్థానిక నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కార్యాచరణ ప్రారంభించారు.

నియోజకవర్గంలో ప్రభావవంతమైన వ్యక్తులను కలిసి పార్టీకి మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ప్రముఖ మలయాళం, తమిళ సినీ నేపథ్య గాయకుడు మధు బాలకృష్ణన్‌ను బీజేపీ తోడుపుల్లా మండల కార్యవర్గంతో కలిసి కలుసుకున్నారు.

రానున్న కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ఎన్నికల వ్యూహాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# మోదీ నేతృత్వంలో దేశం సుభిక్షం



**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రపంచంలో ని దేశాలన్ని కూడా యుద్ధ భయంతో అతలాకుతలం అవుతుంటే భారతీయులందరు కూడా ప్రశాంతంగా ఉండడానికి కారణం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సుభిక్షమైన పాలన వలననే అని బీజేపీ మైనారిటీ మోర్చా ఆంధ్ర కోస్టల్ జోన్ ఇంచార్జ్ డా షేక్ అబ్దుల్ ఖుద్దు స్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్క సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చేస్తూ మరొక వైపు ప్రపంచ స్థాయిలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. యుద్ధ వాతావరణం వేల భారత దేశానికీ చెందిన నౌక లకు ఇరాన్ అనుమతి ఇవ్వడం పట్ల నరేంద్ర మోడీ భారత దేశం పై ఉన్న నమ్మకం అని తెలిపారు. యుద్ధ భయంతో అనేక దేశాలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతుంటే భారతీయులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు సంక్షేమ పథకాలను అమలుచేస్తు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పీఎం కిసాన్ వంటి పథకాలు అమలు నిదర్శనం అన్నారు. స్థానిక బీజేపీ మహిళా నాయకురాలు నాయకులు మండవ ఆదిలక్ష్మి, బీజేపీ సీనియర్ నాయకులు గంటా శ్రీనివాసరావు, బీజేపీ మహిళా నాయకురాలు గంటా నాగ జ్యోతి లు మాట్లాడుతు రాష్ట్రం లి కూటమి నేత్రుత్వంలో ప్రజలకు సుభిక్షమైన పాలన అందిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ల సమన్వయంతో ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తునట్లు తెలిపారు.

# ప్రకృతి సాగు రైతు రోశయ్యకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంస



- 75 సెంట్లలో 52 రకాల పంటలు సాగు చేస్తోన్న గుంటూరు జిల్లా, అత్తోటకు చెందిన రైతు రోశయ్య
- ప్రకృతి సేద్యంతో అద్భుతాలు సృష్టిస్తున్న రైతు రోశయ్యకు ప్రణామాలు అంటూ ఎక్స్‌లో సీఎం వ్యాఖ్య

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** భూమిని తల్లిలా భావించి...ప్రకృతి సేద్యంతో అద్భుతాలు సృష్టిస్తున్న గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, అత్తోట గ్రామ రైతు రోశయ్య కి నా ప్రణామాలు తెలియజేస్తున్నాను. ఎనభై ఏళ్ల వయసులో కేవలం 75 సెంట్ల భూమిలో 52 రకాల పంటలు పండిస్తూ..... నెలకు రూ.20 వేలకు పైగా ఆర్జిస్తున్న రోశయ్య విజయగాథ స్ఫూర్తిదాయకం. 2016లో ఏపీలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి నాడు తీసుకున్న చర్యలతో ప్రేరణ పొంది ప్రకృతి సాగు మొదలు పెట్టిన రోశయ్యగారు సాధిస్తున్న విజయాలు ఆదర్శం. రోశయ్యకి హృదయపూర్వక అభినందనలు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467